**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 03 మార్చి, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణం చెల్లింపులు చేపట్టాలని కోరుతూ...**

అగ్రిగోల్డ్ సంస్థ దేశంలో 8 రాష్ట్రాల్లో 32లక్షల మంది నుండి 7,600 కోట్ల డిపాజిట్లు సేకరించి ఖాతా దారులకు చెల్లింపులు చేయలేదు. దీంతో డబ్బులు చెల్లించిన వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సేకరించిన సొమ్ముతో అగ్రిగోల్డ్ యాజయాన్యం అనేక వ్యాపారాలు నిర్వహించడమే కాకుండా సుమారు 16,000 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఖాతా దారులకు డబ్బులు చెల్లించకుండా కంపెనీల ఆస్తులను బదలాయించడం ద్వారా అగ్రిగోల్డ్ సంస్థ మోసానికి పాల్పడింది. దీనిపై విచారణ చేసిన సి.ఐ.డి. ఈ కంపెనీకి సుమారు 20000 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నట్లు ప్రకటించారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం డబ్బులు చెల్లించకపోవడంతో ఇప్పటికే 103 మంది ఖాతాదార్లు, ఏజెంట్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. లక్షలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులన ఎదుర్కొంటున్నాయి. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని గతంలో మీరు హామీ ఇచ్చిఉన్నారు. ప్రభుత్వం ఖాతాదారులకు చెల్లింపులు చేపట్టడంలో హామీని నెరవేర్చనందున బాధితులంతా ఈ నెల 6 నుండి విజయవాడలో నిరాహారదీక్షలు చేపడుతున్నారు. తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకుని వారి సంఘంతో చర్చలు జరిపి నిరాహార దీక్షలను నివారించాలి. దీనికోసం అగ్రిగోల్డ్ ఆస్తుల వేలంను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు రావాల్సిన సొమ్మును తిరిగి చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి